This Question Paper contains 2 Printed Pages www.sakshieducation.com

**New Syllabus**

**01T(A)**

# TELUGU, Paper - I

*(First Language)*

**Parts A and B**

**Time : 2½ Hours]** **[Maximum Marks : 50**

***Instructions :***

1. *Answer the questions under **Part-A** on a separate answer book.*
2. *Write the answers to the questions under **Part-B** on the question paper itself in the space provided and attach it to the answer book of **Part-A**.*

---

## Part-A

***Time : 2 Hours*** ***Marks : 35***

**I. అవగాహన – ప్రతిస్పందన (15 మార్కులు)**

**1.** కింది పద్యాలలో **ఒకదానికి** ప్రతిపదార్థం రాయండి. **5**

(అ) బీదలకన్న వస్త్రములు పేర్మినొసంగుము తుచ్ఛసౌఖ్యసం
పాదనకై యబద్ధముల బల్కకు, వాదములాడబోకు, మ
ర్యాదనతిక్రమింపకు, పరస్పరమైత్రి మెలంగు, మిట్టిపౌ
వేదములంచెరుంగుము, వివేకధనంబిది నమ్ము చిత్తమా!

(ఆ) సురుచిరతారకాకుసుమశోభి నభోంగణభూమిఁ గాలమ
స్గరువపుసూత్రధారి జతనంబున దిక్పతికోటి ముందటన్
సరసముగా నటింపఁగ నిశాసతి కెత్తిన క్రొత్తతోఁపుఁబెం
దెర యన నొప్పె సాంధ్యనవదీధితి పశ్చిమదిక్తటంబునన్.

**2.** కింది పద్యాలలో **ఒకదానిని** పూరించి భావాన్ని రాయండి. **5**

(అ) అనలజ్యోతుల నీ పతివ్రతలఁ ..............................

.................................................................

.................................................................

................................... దుశ్చారిత్రముల్ సాగునే?

(ఆ) ఆకంఠంబుగనిప్డు ..............................

.................................................................

.................................................................

................................... శిలోంఛప్రక్రముల్ తాపసుల్!

P.T.O.



www.sakshieducation.com

www.sakshieducation.com


3. కింది గద్య భాగాన్ని చదవండి. (5) ప్రశ్నలు తయారు చేయండి. 5

రాజకీయాలలో బూర్గుల వారి సమ్యక్ దృష్టికోణం సంకుచిత సైద్ధాంతిక అరలకు తావివ్వలేదు. వారు పుట్టింది జాగీర్‌దారీ కుటుంబంలో అయినప్పటికి వారు పూర్వపు హైదరాబాద్ సంస్థానంలో తరతరాల నుండీ వస్తూఉన్న జాగీర్‌దారీ వ్యవస్థను రూపుమాపడానికి వెనుకాడలేదు. వారి స్నేహకోటిలో పెద్ద పెద్ద భూస్వాములు చాలామంది ఉండేవారు. అయినప్పటికినీ వారు పూర్వపు హైదరాబాద్ రాష్ట్రంలో దున్నేవానికి భూమిహక్కు నిచ్చే కౌలుదారీచట్టాన్ని తయారుచేసి, దేశంలో సామ్యవాద వ్యవస్థకు మార్గదర్శకులైనారు. ఆ చట్టాన్ని అమలు పరచడానికి వారు ఎంపిక చేసిన జిల్లాల్లో ఎక్కువగా నష్టపోయిన భూఖామందులు వారి బంధువులూ, రాజకీయ సహచరులే.

## II. స్వీయరచన (20 మార్కులు)

(అ) కింది ప్రశ్నలకు **నాలుగైదు** వాక్యాల్లో సమాధానాలు రాయండి. 4×2=8

4. 'ధన్యుడు' పాఠ్యభాగ రచయితను గురించి రాయండి.
5. నగర జీవికి తీరిక దక్కదు కోరిక చిక్కదనే పంక్తుల్లోని వాస్తవాన్ని వివరించండి.
6. 'గోరంత దీపాలు' కథానిక ద్వారా మీరు గ్రహించిన ముఖ్యమైన ఐదు విషయాలు రాయండి.
7. 'మాతృభావన' పాఠ్యభాగ నేపథ్యం రాయండి.

(ఆ) కింది వానిలో ప్రతి భాగంలో కనీసం **ఒక** ప్రశ్నకు పది లేక పన్నెండు వాక్యాల్లో సమాధానాలు రాయండి.

2×6=12

8. బసవేశ్వరుని పరిణయం పాఠం సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి.

**(లేక)**

'మాణిక్యవీణ' కవితా సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.

9. 'పల్లెటూళ్ళు ప్రశాంత జీవిత సౌఖ్యానికి పుట్టిళ్ళు' దీన్ని సమర్థిస్తూ సమాధానం రాయండి.

**(లేక)**

శిశువుల పెంపకంలో పక్షులకు, మానవులకు మధ్య ఉన్న సామ్యాలను రాయండి.

---


www.sakshieducation.com